# అది యుద్ధమే!

# (6:10-12)

నాకు బిల్లీ అనే స్నేహితుడున్నాడు, అతడు పోలీసు. 1994 నవంబరులో, ఫోర్ట్‌వర్త్, టెక్సాస్‌లోని ఒక యింటికి ఒక వారంటు జారీ చేయడానికి చట్ట సంబంధమైన అధికారులతో పాటు బిల్లీ కూడా వెళ్లాడు. అక్కడ తుపాకులు పేల్చబడ్డాయి. ఒక బుల్లెట్ బిల్లీ కాలిలోగుండా దూసుకొనిపోయింది. బిల్లీకి చనిపోవునంతగా రక్తం కారిపోయింది. అయినా అతడు బ్రతికాడు దేవునికి స్తోత్రం!

బిల్లీ మృత్యువును రుద్దుకుంటూ వెళ్లిన సంఘటన, నాకొక కథను జ్ఞాపకం చేస్తుంది. ఆ కథలో ఒక పోలీసు ఆస్పత్రి పడకమీదనున్న తన పాలివాని ప్రక్కనే కూర్చుండియున్నాడు. ఆస్పత్రి పాలయినవాడు మృత్యువాతపడునంతగా బుల్లెట్‌తో గాయపరచబడ్డాడు. అలా గాయపడినవాని భార్య ఆ ప్రక్కనే ఉండి, కన్నీళ్లు నింపుతూ, ఆ పోలీసుతో యిలా అంది: "నేనెన్నడూ గుర్తించలేదు ... ఇప్పటివరకు నేను నిజంగానే అర్థం చేసికోలేదు. అక్కడ యుద్ధమే జరిగింది, కదా?"

ఎఫెసీయులకు తాను వ్రాసే పత్రికను ముగించుతూ, క్రైస్తవ జీవితాన్ని గురించి దాదాపుగా అతడు ఆలాటి ప్రతిపాదననే చేశాడు: "అది యుద్ధమే." జీవితం గుండా సులభంగా పోయే మార్గమేదీ ఎదురు చూడవద్దని అతడు మనకు తెలియజేశాడు. క్రైస్తవ్యం ఒక పోరాటం, ఒక రణరంగం, "ముగింపువరకు యుద్ధం చేయడమే అయ్యింది."

మానవాతీతమైన ఈ రణరంగంలో మనలో ఎవ్వరం సొంతగా గెలువలేం. ఆయన మనకు ప్రసాదించిన యుద్ధోపకరణముల బలముతో మాత్రమే ఈ యుద్ధంలో గెలుపొందే అవకాశముంది:

> తుదకు ప్రభువుయొక్క మహా శక్తినిబట్టి ఆయనయందు బలవంతులై యుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగకవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోకనాథులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడు చున్నాము (6:10-12).

పౌలు యొక్క మాటలు శాశ్వతమైన ఈ సత్యాన్ని మనకు ప్రసాదిస్తున్నాయి: దేవుని యుద్ధ విధానాన్ని అమలు చేసినప్పుడు సాతానుకు విరోధంగా చేసే యుద్ధంలో క్రైస్తవులు గెలుపొందుతారు.

## యుద్ధంలో గెలవాలంటే పోరాటానికి సిద్ధపడాలి

ఆత్మ సంబంధమైన ఈ రణరంగానికి అవసరమైన శక్తికి మూలం మననుండి కలిగేది కాదు. అది దేవుని వద్దనుండి వస్తుంది. పౌలు యిలా అంటున్నాడు: "తుదకు ప్రభువుయొక్క మహా శక్తినిబట్టి ఆయనయందు బలవంతులై యుండుడి." అక్షరార్థంగా, "మనము ప్రభువునందు బలపరచబడాలి" అని అతడు తెలిపాడు.[1] "మొండిగా నిలబడు" లేక నీ శక్తిని ప్రదర్శించు అని పౌలు మనకు తెలపడం లేదు. అపవాది తంత్రములను ఎదిరించడానికి శక్తిమంతులం కావాలంటే, శక్తికి మూలమైయున్న ఒకే ఆధారంనుండి దాన్ని పొందడానికి రమ్మని పౌలు మనలను ఆదేశిస్తున్నాడు. దాన్ని సరళంగా చెప్పాలంటే, దేవుని శక్తికి వేరుగా మనం నిరీక్షణలేనివారమైయున్నాం.

యుద్ధంలో జయమొందడానికి సరిగ్గా అవసరమైన శక్తి మనకు దేవుని బలమునుండి లభ్యమౌతుంది. దేవుని శక్తినిబట్టి నమ్మశక్యంగాని బలం దాగియున్నట్టు పౌలు మనకు తెలియజేశాడు. అధ్యాయం 1లో పౌలు ఈ సంగతిని ప్రస్తావించాడు: "... విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్యమెట్టిదో ... ఆయన ఆ బలాతిశయముచేత క్రీస్తును మృతులలోనుండి లేపి..." (1:19, 20ఎ). క్రీస్తును మృతులలోనుండి లేపిన శక్తి ప్రతి క్రైస్తవునికి లభ్యమౌతుంది.

దాన్ని చదివి, దాన్ని మన జీవితాలకు వర్తింపజేసికొంటుండగా ఆ శక్తిని మనం దేవుని వాక్యమందు కనుగొంటాం. ప్రార్థనయందు ఆయనను మనం వెదకినప్పుడు దేవుడు తన శక్తిని మనకు లభ్యమయ్యేలా చేస్తాడు. సాటి క్రైస్తవుల ప్రోత్సాహము, మాదిరి, వారి ప్రభావం ద్వారా కూడా దేవుడు తన శక్తిని ప్రచురింపజేస్తాడు. ఆయన శక్తిచేత బలపరచబడినవారమై అనుదినం మనం యుద్ధానికి సిద్ధపడవలసినవారమై ఉన్నాం.

దేవుడు అనుగ్రహించే శక్తిని మనం ఎలా పుంజుకోగలమో – దాన్ని గూర్చి పౌలు ప్రత్యేకించి యిలా వ్రాశాడు: "దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి" (6:11బి). "సర్వాంగ కవచము" అనేది *panoplia* అనే గ్రీకు పదంనుండి వచ్చింది. సంపూర్తియైన కవచాన్ని గూర్చి అది తెలియజేస్తుంది. పౌలు పలుమార్లు లోకంలో దేన్ని చూచాడో, దాన్ని ఆత్మ సంబంధంగా యిక్కడ చిత్రిస్తున్నాడు – శత్రువుతో పోరాడడానికి సిద్ధంగా ఉండి, యుద్ధంకొరకు ఆయుధ ధారియైన సైనికుని పౌలు సూచించాడు. 6:13–20లో, ఈ సర్వాంగ కవచాన్ని అతడు వర్ణించాడు.

కవచాన్ని ధరించుకోమని పౌలు మనకు ఆదేశాన్ని జారీచేశాడు. అతని మాటల్లో ఉన్న అవసరతను గమనించు. తనకు కుదిరితే వ్యక్తిగతంగా ఈ విషయాన్ని అతడు మనకు చెప్పేవాడే: "మీ కుటుంబాలకొరకు మీరు పోరాడునట్టు, తండ్రులారా, మీరు దాని ధరించుకొనుడి. తల్లులారా, కవచాన్ని ధరించుకొనండి, అపవాది మిమ్మును ఓడింపకుండునట్టు, నవ యువకులారా, కవచాన్ని ధరించుకొనండి. సీనియర్ క్రైస్తవులారా, కవచాన్ని ధరించుకొనండి. భూనివాస కాలపు కడ భాగంలో, మీ భద్రతను పోగొట్టుకొనకండి. యుద్ధం యింకా ముగియలేదు. దేవుని కవచాన్ని ధరించుకొని ఉండండి."

యుద్ధం యొక్క ఉద్దేశాన్ని పౌలు ఈ మాటల్లో సూచించాడు: “మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు” (6:11ఎ), డ్రగ్స్‌గాని, సారాయిగాని, రతి రహస్యపు పుస్తకాలుగాని, జూదంగాని మన కడపటి శత్రువులు కావు. మన నిజమైన శత్రువుచే వినియోగింపబడే ఆయుధాలు మాత్రమే. తన బలమంతటితో మనమీదికి వచ్చే శత్రువు మహా బలిష్ఠుడు! దేవుని సహాయం లేకుండ అపవాది తంత్రాలను మనం ఎదిరించలేం. అపవాది మానవునికంటె శక్తిగలవాడు, యుక్తిపరుడు తంత్రములుగలవాడు, దుష్టుడు. అపవాదితో పోరాడి జయించడానికి నరునికి ఉన్న ఏకైక నిరీక్షణ వానిని జయించిన యేసుక్రీస్తే! క్రీస్తునందున్న దేవుని సహాయం లేకుండ అపవాదితో పోరాడి బ్రతుకగలవాడెవడును లేడు. అపవాదితోగల పోరులో జయమొందడానికి ఒకే మార్గం దేవుడిచ్చు సర్వాంగ కవచాన్ని ధరించుకొనడం, ప్రభువు యొక్క మహా శక్తిని బట్టి ఆయనయందు బలవంతులైయుండడం మాత్రమే.

సైనికులు రణరంగంలో ప్రవేశించారంటే – వారికి యుద్ధ పన్నాగం కావాలి. అంతేగాక, మనం సిద్ధపడవలసిన తీరును అతడు మనకు తెలిపాడు. ప్రభువు యొక్క మహా శక్తిని బట్టి ఆయనయందు బలవంతులైయుండకపోయినా, దేవుడిచ్చు సర్వాంగ కవచాన్ని ధరించుకోకుండ అలక్ష్యం చేసినా, ఆత్మ సంబంధమైన ఆత్మహత్యకు పాల్పడినట్టే ఔతుంది. ఆ బలము, ఆ కవచము లేకుండ జీవితంగుండా వెళ్లాలనుకునే క్రైస్తవులు అంతవరకు సజీవులుగా ఉండలేరు. నీవుగాని, నీ కుటుంబంగాని అట్టి దుర్ఘటనకు పాల్పడకుండ జాగ్రత్త సుమండి. “ప్రభువునందు బలవంతులైయుండండి, దేవుడిచ్చు సర్వాంగ కవచాన్ని ధరించుకొనండి.” దేవుడనుగ్రహించు ఆత్మ సంబంధమైన ప్రతి మూలాన్ని సద్వినియోగం చేసికొంటూ యుద్ధానికి సిద్ధంకండి. అదియే నీకు నిరీక్షణాధారమై యుంటుంది!

## యుద్ధంలో జయమొందడానికి శత్రువును ఎరగడం అవసరం

సంఘర్షణలోనికి దిగకముందు నీ విరోధిని గూర్చి నీవు తెలిసికోగలిగినదంతా నీవు తెలిసికోవాలని జ్ఞానం బోధిస్తుంది. క్రీడల జట్టులు తమ్మును ఎదిరించేవారిని గూర్చి తెలిసికొంటాయి. అమ్మకపు జట్లు ఎదురయ్యే పోటీని గూర్చి తెలిసికొంటాయి. యుద్ధానికి సిద్ధపడే సమయంలో సైన్యాధిపతులు తమ శత్రువులను గూర్చిన సమాచారాన్ని సేకరిస్తారు. తంత్రములలో జయమొందడానికి నీ వైరిని గూర్చి ఎరగడం కీలక పాత్రను పోషిస్తుంది.

తన శత్రువు ఎంత యుక్తి, శక్తిగలవాడైయున్నాడో పౌలు క్రైస్తవులకు వివరిస్తున్నాడు: పౌలు దీన్ని ఎందుకు చేశాడు? ఎందుకంటె, సిద్ధపాటు లేకుండ అపవాదిని ఎదిరించినా, లేక యుద్ధాయుధాలను ధరించకుండ నీ సొంత బలమైన శక్తితో నీవు యుద్ధానికిపోయినా, అపవాది నిన్ను నాశనం చేస్తాడు.

శత్రువును గూర్చి పౌలు మూడు వాస్తవాలను తెలుపుతున్నాడు. మొదటిది, మన

శత్రువు బలవంతుడు. 12వ వచనం యిలా అంటుంది: "ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాథులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము." శక్తివంతమైన బిరుదులతో పౌలు శత్రువులను వర్ణించాడు: "ప్రధానులు," "అధికులు," "శక్తులు" అన్నట్టు శత్రువును సూచించాడు. ఈ బిరుదులన్నిటిని ఉపయోగించడంలో పౌలు మనస్సులో ఏమి దాగియుందో నాకు తెలియదు గాని, శత్రువు కలిగియున్న బ్రాహ్మాండమైన శక్తి, అధికారములవైపుకు మన దృష్టిని అతని మాటలు ఆకర్షిస్తున్నాయి.

అపవాది యొక్క శక్తిని గూర్చి బైబిలు కొంత అవలోకనాన్ని మనకు యిస్తుంది. ఈ లోక రాజ్యములన్నియు వాటి మహిమయు నాకు యివ్వబడిందని అపవాది ప్రభువైన యేసుతో అన్నప్పుడు, ఆయన దాని విషయంలో వానితో తర్కించలేదు (మత్తయి 4:8, 9). "ఈ లోకాధికారి"యని ప్రభువు అపవాదిని అభివర్ణించాడు (యోహాను 12:31). దేవునికిని, ఆయనకు లోబడేవారికిని వ్యతిరేకంగా అపవాది తనను తాను నిలుపు కొంటున్నట్టు కన్పిస్తుంది. "ఈ యుగ సంబంధమైన దేవత" అని పౌలు అపవాదిని వర్ణించాడు (2 కొరింథీ. 4:4). సువార్త వెలుగును అవిశ్వాసులు చూడకుండునట్లు అపవాదియు వాని అనుచరులును వారి మనస్సులకు గ్రుడ్డితనం కలిగిస్తారు. "గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగులాడుచున్నాడని" పేతురు అపవాదిని గూర్చి తెలిపాడు (1 పేతురు 5:8). "లోకమంతయు దుష్టునియందున్నదని" యోహాను అన్నాడు (1 యోహాను 5:19). తటస్థ భూమి ఏదీలేదు. నీవు ప్రభువైన యేసు యొక్క ఆధిపత్యం క్రిందయైనా జీవించాలి లేదా అపవాది స్వాధీనంలోనైనా ఉండియుండాలి.

"ప్రభువైన యేసు అపవాదిని ఓడించి విజయాన్ని సంపాదించాడని" ఎవరైనా అనవచ్చు. వాస్తవమే. అయినా, అపవాదిగాని, వాని దయ్యపు మూకగాని ఓటమిని అంగీకరించడం లేదు. వారు సంపూర్ణంగాను, చివరిగాను నశింపజేయబడలేదు. అందువలన, వెదకి నరజాతిని "నశింపజేయాలనే" పనియందే వారు నిమగ్నమైయున్నారు. వ్యక్తిగతమైన జీవితాలను పాడుచేయడానికి, నాశనం చేయడానికి చెప్పుకోదగినంత శక్తి వారికుంది.

రెండవది, మన శత్రువు దుష్టుడు. మన పోరాటము "ఆకాశమండలమందున్న దురాత్మల సమూహంతో" (6:12బి). శక్తి అనేది ఎక్కువ మేలు చేయడానికిగాని, ఎక్కువ కీడు చేయడానికిగాని వినియోగింపవచ్చు. మన శత్రువును, వారి అనుచరులను నాశనం చేయడానికి తమ శక్తిని ఉపయోగిస్తారు. దుష్టత్వపు దిశగా వారు దాన్ని త్రిప్పుతారు. అంధకార సంబంధమైన శక్తులుగా వారు ప్రాతినిధ్యమిస్తారు. అంధకారమే వారి ఆధిపత్యమైయుంది. ఎంతగా పాడు, నాశనం వారు చేయగలరో దానినంతటిని క్రూరంగాను, సంపూర్ణంగాను చేస్తారు.

మూడవది, శత్రువు మోసయుక్తమైనవాడు. 11వ వచనం తిరిగి చదువు. "అపవాది తంత్రములని" పౌలు వాని గూర్చి తెలిపాడు. వాడు తంత్రగొండి. "నేను అపవాదిని. నీ జీవితాన్ని పాడుచేసి, నాతోపాటు నిన్ను నరకానికి కొనిపోవడానికి నేను యిక్కడ ఉన్నాను" అని

అపవాది తనను తాను పరిచయం చేసికొని, తాను మనకు చేయబూనిన పనిని చెప్పాడు. వాడు నేరుగా మనయొద్దకు ఎన్నడూ రాడు. అతడు తంత్రాన్ని ఉపయోగిస్తాడు, వాడు అబద్ధాలను ప్రేమిస్తాడు, మోసగించడమందు వాడు ఆనందిస్తాడు.

> పాపంలోనికి మనలను దింపడంలో, వాడు మోసంలో మొనగాడు.
> - అది అంత చెడ్డదేమీ కాదని, అది బాధించదని – మనలను ఒప్పింప జూస్తాడు.
> - మన సంగతి ఎవరూ తెలిసికోలేరు, దేవుడు ఎలాగూ క్షమిస్తాడని ఒప్పింప జూస్తాడు.
> - చేయడానికి వాడు మనలను శోధించేది నిజంగా మనలను తృప్తిపరచుతుందని ఒప్పిస్తాడు.
> - మనం లక్ష్యపెట్టకుండునట్లు ఆత్మ సంబంధమైన మన బంధకాలను వాడు తెంపుతాడు.
> - బహుగా విసిగి అలసిపోయేలా చేసి, వెంటనే లభించే ఉపశమనం కోసమైనా యిష్టపడేలా చేస్తాడు.
> - ఏది సరియైనదో ఎరుగలేనంతగా మన ఆలోచనలను మళ్ళివేస్తాడు.[2]

శత్రువు మోసగాడు, తంత్రగొండి, యుక్తిపరుడు. వెలుగు దూతవలె వేషం ధరిస్తాడు (2 కొరింథీ. 11:14). వాని కార్యాలు యుక్తితో కూడిన అనేక రూపాల్లో బయలుపరచ బడతాయి. ఆలాటివానికి వ్యతిరేకంగా గెలుపొందడానికి మనకు ఎంత అవకాశం ఉంది? మనలో మనకే ఏ అవకాశం లేదు. దేవునితో పొత్తులేకుండ వానితో పోరాడితే, మనం నాశనమౌతాం. పౌలు విన్నపం యొక్క అవసరతను యిది వివరిస్తుంది. మన శత్రువు యొక్క శక్తిని మనం ఎరిగినప్పుడు, దేవుడు మనకు ఎంతగా అవసరమనే సంగతిని మనం గ్రహించగలుగుతాం.

కొంచెంసేపు ఆది శత్రువును గూర్చి ఆలోచించు. దుష్ట శక్తి ఎంత బలీయమైనదో ఆలోచించు. లోకంలోనికి అపవాది ఎంత చేటును తీసికొనియుంటుందో ఆలోచించు. వాని చూపులు నీమీద వేసియున్నాడన్న సంగతిని గుర్తుంచుకో. నీవు వానికి కావాలట. పైగా నిన్ను జయించడానికి కావలసినంత బలం వాడు చేకూర్చుకున్నాడు. అపవాదియు వాని అనుచరులును ఎంత దుష్టులో ఆలోచించు. దేవునికి ప్రాతినిధ్యమిచ్చే ప్రతిదానికి విరోధంగా వారు నిలిచియున్నారు. అది చాలదన్నట్టు నిన్ను తమవైపుకు ఈడ్చుకొని పోజూచుచున్నారు. దీన్ని గూర్చి నీవు యోచించేటప్పుడు, శత్రువు ఎంత మోసయుక్తమైన వాడో కూడా ఆలోచించు. నిన్ను దేవునికి వ్యతిరేకంగా త్రిప్పివేయడానికి, ఈ యుగ సంబంధమైన దుష్టశక్తులు సాధ్యమైతే ఏ తంత్రాన్నైనా ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నాయి. శత్రువును గూర్చి అర్థం చేసికొనే విషయం దగ్గరకు మనం వచ్చినప్పుడు, కన్నులను తేటగా విప్పి చూడవలసియుంటుంది.

## ముగింపు

తమ కొరకైన దేవుని యుద్ధ ఏర్పాటును క్రైస్తవులు అమలుచేసినప్పుడే అపవాదితో వారు చేసే పోరాటంలో జయమొందుతారు. రెండు సంగతులు చేయవలసిందిగా నేను నిన్ను అడుగుతాను. మొదటిది, అపవాదిని నీయంతట నీవే ఎదుర్కొన ప్రయత్నించనని

ప్రార్థనలో దేవునియెదుట స్థిరం చేసికో. ఆత్మ సంబంధమైన పోరాటాలను నీవు స్వయంగాను ఒంటరిగాను పోరాడలేవు. నీకు అవసరమయ్యింది కేవలం అదే అయ్యున్నప్పటికిని, నీ స్వంత శక్తిమీద ఆనుకొనడానికి, ఆధారపడడానికి తెగించకు.

రెండవది, దినమంతా, అనుదినము ఆయన శక్తిని నీవు వెదకునట్లు దేవుని యెదుట ప్రార్థనయందు నిన్ను నీవు అప్పగించుకో. ఆయన సర్వాంగ కవచం యొక్క అవసరతను ఆయనకు విన్నవించుకో. ఆయన కవచాన్ని ధరించుకొని దాన్ని ఉపయోగించగల శక్తిని ప్రసాదించునట్లు దేవుని వేడుకో. ప్రతి దినం నీవు యుద్ధ భూమిలో ఉన్న సంగతి నీకు జ్ఞాపకం చేయబడేలా ఆయనకు విన్నవించుకో – జీవంగాని మరణంగాని సమస్త పోరాటాన్ని అంగీకరించు – జయించిన క్రీస్తు ప్రభువు పక్షంగా ఉండకోరుకో.

నవీన భాషలోనికి చేయబడిన తర్జుమాలలో పౌలు యొక్క మాటలను మరోసారి ఆలోచించు.

> దేవుడు బలవంతుడు. బలవంతుడవుగా నీవు ఉండాలని ఆయన కోరుతున్నాడు. గనుక యజమానుడు నీకొరకని వేరుగా ఉంచిన దానినంతటిని తీసికో, శ్రేష్ఠమైన పదార్థములతో చక్కగా చేయబడిన ఆయుధాలు. అపవాది నీ మార్గములోనికి విసరివేసే ప్రతిదానిని ఎదుర్కొన శక్తిగలిగియుండునట్లు వాటిని ధరించుకో. ఇది సాయంత్రం పూట జరిగే క్రీడారంగపు పోటీకాదు, దానినుండి వెళ్లిపోయి కొన్ని గంటల తరువాత మరచిపోడానికి. ఇది కాచుకునేవారికి, అపవాదితోను, వాని దూతలతోను, చావో బ్రతుకో అంతంవరకు పోరాడేవారికి.
>
> సిద్ధపడియుండు. నీవు స్వంతగా చేపట్టలేనంత ఎక్కువైనదానికి నీవు విరోధంగా ఉన్నావు. దేవుడిచ్చే ప్రతి ఆయుధాన్ని నీవు పొందగల సహాయమంతా తీసికో. కేక తప్ప మిగిలినదంతా అయిపోయినప్పుడు, నీవు యింకను నీ పాదాలమీదనే నిలిచియుంటావు (6:10–13; TM).

ప్రభువైన యేసు లేకుండగను, క్రైస్తవులకు ఆయన ప్రసాదించే బలము లేకుండగను నీవు ఈ జీవితాన్ని జీవించ ప్రయత్నిస్తున్నావా? ప్రభువు లేకుండ నీవు జయించలేవు. ఆయనను వెదకు. ఆయన నీ బలమైయుంటాడు. అపవాదిని ఎదిరించడానికి ఆయన నీకు సహాయపడతాడు. ఆయన తన విజయాన్ని నీతో పంచుకుంటాడు.

ఆయన అనుగ్రహించేది నీవు తీసికొనేలా ప్రభువు నిన్ను బలవంతము చేయడు. నీ సొంత నిర్ణయాన్ని ఆయన చేసికోనిస్తాడు. అంధకారంతో నీవు స్వయంగా పోరాడ ప్రయత్నించడంలో మరో క్షణం కూడా నీవు గడుపనవసరంలేదు. దుష్ట లోకం నిన్ను నాశనం చేస్తాది సుమీ. "నీకు ప్రభువైన యేసు కావాలి. నీవు నీ పాపముకొరకు చనిపోయావు. నా పాపములు కడిగివేసికొనడానికి నేను బాప్తిస్మం పొందగోరుతున్నా, నీ బలంతో నడవడానికి యిక నేను మొదలుపెడతానని" చెప్పడానికి నీవు సిద్ధపడి యుండాలి.

దేవుడిచ్చు సర్వాంగ కవచం ధరించుకొనకుండగనే, కొందరు క్రైస్తవులు ఆత్మ సంబంధమైన (యుద్ధాలు) పోరాటాలు చేస్తుండవచ్చు. నీవు ఎక్కడ ఉండాలని సాతాను కోరుకుంటున్నాడు, సరిగ్గా నీవు అక్కడే వానికి దొరికిపోతావు. ఆత్మ సంబంధమైన యుద్ధాన్ని గూర్చి నీవు ఎరిగినదానినంతటిని నిర్లక్ష్యపెట్టుమని వాడు నిన్ను

కోరుకుంటున్నాడు. దేవునివైపుకు తిరిగి, నీయొద్దనుండి పారిపొమ్మని అపవాదితో చెప్పు. తన శక్తిని నీకు ప్రసాదించడానికి దేవుడు సిద్ధంగా ఉన్నాడు. ఆయన తన సర్వాంగ కవచాన్ని నీ కొరకు సిద్ధంగా ఉంచాడు. సరియైన తీర్మానం నీవు చేసికొనేలా ఆయన నీ కొరకు వేచియున్నాడు.

---

సూచనలు

[1]గ్రీకు క్రియావాచకం *endunamoo*. ఇది 10వ వచనంలో వర్తమానం – అణిగియుండిన ఆజ్ఞార్థకమైన క్రియా వాచకంలో ఉంది. ఇది రెండు ప్రాముఖ్యమైన సంగతులను తెలుపుతుంది. (1) “బలపరచబడియుండు” అనేది మనపట్ల కొనసాగే ఆగని చర్యయై ఉంది. (2) అది మనకు చేయబడునట్టు మనం అనుమతించేది. మనకు మనమే బలపరచుకోలేం; మనం బలపరచబడుటకు సమ్మతించుతాం. [2]Max Anders, *The Good Life: Living With Meaning in a “Never-Enough” World* (Dallas: Word Publishing, 1993), 234.